RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 302
ఆదివారం, అక్టోబర్ 18, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

ఏ బంధం అయినా ఉంటే అద్దంలా ఉండాలి లేదంటే నీడలా ఉండాలి. ఎందుకంటే... అద్దం ఎప్పుడూ అబద్ధం చెప్పదు. నీడ ఎన్నడూ మనల్ని వదిలివెళ్లదు.

తెలంగాణలో భూసమగ్ర సర్వేపై మంత్రి పొంగులేటి సమీక్ష..

ఏలు కీలక ఆదేశాలు జారీ




హైదరాబాద్, అక్టోబర్ 17:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్న తాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేర కు భూ రీసర్వేలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ముందు భూ యజమానులకు నోటీసులు ఇవ్వా లని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూము లు, గ్రామకంఠాల హద్దులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 'రాష్ట్రవ్యాప్త ంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర సర్వేను చేపట్టింది. మూడు దశల్లో ఈ భూసర్వే కొనసాగుతుంది. వచ్చే నెలాఖరులోగా తొలిదశ సర్వే పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నాం. తొలి దశలో భాగంగా ఇప్పటికే 2,720 గ్రామా ల్లో భూ రీసర్వే పూర్తి అయింది. సర్వేలో భాగం గా ప్రతి భూకమతానికి కచ్చితమైన హద్దులు నిర్ణయిస్తున్నాం. అనంతరం ప్రతి సర్వేనెంబర్‌కు ప్రత్యేక భూదార్ ఐడీని కేటాయిస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో భూముల కొలతలు తీసుకుని డిజిటల్ రూపంలో వివరాలను భద్రపర ుస్తున్నాం. ఈ వివరాలన్నింటినీ భూ భారతి పోర్టల్‌లో నమోదు చేస్తున్నాం. ఈ మేరకు భూయజమా నులకు ఏవైనా అభ్యం తరాలు ఉంటే స్వీకరిస్తాం. పాలేరు నియోజ కవర్గంలో త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేస్తాం. కాగా, నేలకొండపల్లి మండలం కొంగరలో 665 ఎకరాల్లో వందశాతం రీసర్వే పూర్తి అయింది' అని మంత్రి పేర్కొన్నారు.

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించండి

- నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.
- హైదరాబాద్‌లో బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డులను ఆయన ప్రదానం చేశారు.
- నీరు, విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించండి



హైదరాబాద్, అక్టోబరు 17 :

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా యువకళాకారులు పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవం కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో నీరు, విద్యుత్ ను పొదుపుగా వాడు కోవాలని పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే మునుపెన్నడూలేనంత విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ ఫ్యూయెన్సర్లు ముందుకొచ్చి నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిల్మ్ మేకర్స్ పోటీల్లో లఘు చిత్రాలు, ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహంతో పాటు మెమెంటోతో సత్కరించారు. సీఎం పిలుపు మేరకు స్పందించిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండకు భట్టివిక్రమార్క అభినందనలు తెలిపారు.''అక్టోబర్, నవంబర్‌లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే వేసవిలో ఎంత పీక్‌కు వెళుతుందో తెలియదు. చలికాలంలోనే ఎండాకాలం చూస్తున్నాం. 10 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నుంచి 20 వేల మెగావాట్లు దాటిపోయింది. ఇలాంటి పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఇంతకు ముందెన్నడూ తలెత్తలేదు. భవిష్యత్?లో ఇంకా ఎలా పెరుగుతుందో కూడా తెలియదు. అందువల్ల విద్యుత్, నీరును పొదుపుగా వాడుకోండి. ఉన్న నీటిని సంరక్షించేందుకు మార్గాలను చెప్పాలని యంగ్ ఫిల్మ్?మేకర్స్?ను కోరుతున్నాం

'బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది



హైదరాబాద్ :హైదరాబాద్, అక్టోబర్ 17: బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. (శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీజేపీ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రతిసారీ విదేశీ శక్తులను తెరపైకి తెస్తోందని మండిపడ్డారు. చైనా భూ ఆక్రమణపై మాట్లాడే దమ్ము మోదీకి లేదన్నారు. రోహింగ్యాల పేరుతో దేశ ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దొరికితే దొంగ అన్నట్లుంది బీజేపీ తీరు అంటూ మండిపడ్డారు. ఈడీ దాడులు కేవలం ప్రతిపక్ష పార్టీ నేతలపైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎన్నిక పక్రియ నిబంధనలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎందుకు మార్చారని, కమిటీలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను ఎందుకు తొలగించారని పీసీసీ చీఫ్ నిలదీశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ ఎన్నికైన రోజే ప్రమాదాన్ని గురించి రాహుల్ గాంధీ హెచ్చరిం చారని గుర్తుచేశారు. 'మీరు ప్రజల మద్దతుతో గెలవలేరు.. అందుకే ఓటు దొంగతనానికి పాల్పడ్డారు' అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు. పెద్ద రాష్ట్రాలలో ఓట్ల దొంగతనం ఎక్కువగా జరుగుతోందని అన్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సీపీఎం మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నామని మహేశ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో సీపీఎం కలసి పనిచేస్తోందని చెప్పారు. నేటి సీపీఎం పోలిట్‌బ్యూరో మీటింగ్ తర్వాత వారి నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తారన్నారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీల మద్దతు కూడగడతామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

హన్మకొండలో ఐటీ టవర్స్



హనుమకొండ:ఫిట్‌నెస్‌పై అపగాహన కల్పించడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ మీూా నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు మీూాలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలస ముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సండి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఓరుగల్లు ప్రజలకు శుభవార్త తెలిపారు. త్వరలో హనుమకొండలో ×ు టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు.హనుమకొండ హాఫ్ మారథాన్ రన్‌తో సందడిగా మారింది. హయగ్రీవచారి మైదానం నుండి 5 కి.మీ, 10 కి.మీ, 21 కి.మీ మారథాన్ రన్ నిర్వహించారు. వరంగల్ పచ్చిమ మీూా నాయిని రాజేందర్ రెడ్డి తన తనయుడు విశాల్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. మారథాన్ లో వేలాదిమంది యువత, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, క్రీడాకారులు, వికలాంగులు కూడా పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై

ఉక్కుపాదం




హైదరాబాద్, అక్టోబరు 17 : మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్య క్రమాలు, వ్యూహాలను మనం చూడ బోతు న్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొ న్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువ తకు డీజీపీ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 సందర్భంగా (శనివారం) ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణలో మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్ హాజరై, ప్రసంగించారు. ఆరు రోజుల క్రితం వివిధ రాష్ట్రాల్లో ఈ ర్యాలీ ప్రారంభమైందని వెల్లడించారు. ఈ ర్యాలీలో ఐదు రాష్ట్రాల వారు పాల్గొన్నారని అన్నారు.

78వ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్.



హైదరాబాద్:హైదరాబాద్, అక్టోబర్ 17: నగరంలో 78వ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ ముగిసింది. పరేడ్‌కు పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ ట్రైనీ అధికారి గౌరవ్ ఉప్పల్ నాయకత్వం వహించారు. 78వ బ్యాచ్ ఐపీఎస్ ట్రైనింగ్‌లో ఓవరాల్ టాపర్‌గా గౌరవ్ ఉప్పల్ నిలిచారు. ప్లాటూన్ వన్ కమాండర్‌గా తమిళనాడు కేడర్ ఐపీఎస్ ట్రైనీ శివ చంద్రన్ నాయకత్వం వహించారు. రెండో ప్లాటూన్ కమాండర్‌గా తమిళనాడు కేడర్ ట్రైనీ ఐపీఎస్ కవిన్ మోజీ, మూడో ప్లాటూన్ కమాండర్‌గా రాజస్థాన్ క్యాడర్ ట్రైనీ ఐపీఎస్ తేజస్వి దేశ్ పాండే నాయకత్వం వహించారు.నాలుగో ప్లాటూన్ కమాండర్‌గా రాయల్ భూటాన్ పోలీస్‌కు చెందిన లేక్ జిన్ పెల్డెన్ లామో, ప్లాటూన్ ఐదుకు గుజరాత్ క్యాడర్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్ కుహూ గార్గ్, ఆరో ప్లాటూన్‌కు ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ముకుంద సింగ్ నాయకత్వం వహించారు. మౌంటెడ్ ప్లాటూన్‌కు కేరళ క్యాడర్ ట్రైనీ ఐపీఎస్ రిషబ్ భట్ నాయకత్వం వహించారు. ట్రైనింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఐపీఎస్ ప్రొబేషనర్లకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. కప్పులు, ట్రోఫీలను ప్రదానం చేశారు. ఉత్తమ అవుట్‌డోర్ ప్రొబేషనర్‌గా కుహూ గార్గ్‌కు ఐపీఎస్ అసోసియేషన్ స్పోర్ట్స్ ఆఫ్ ఆనర్ కప్ అందజేశారు.అవుట్‌డోర్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యతకు బీఎస్ఎఫ్ ట్రోఫీని లెక్షిన్ పెల్డెన్ లామో అందుకున్నారు. ఈక్వెటేషన్‌లో ప్రతిభకు గాను రిషబ్ భట్‌కు టోంక్ కప్ దక్కింది. పోలీస్ సైన్సెస్‌లో ప్రతిభకు గాను శివచంద్రన్‌కు ఎన్ఎఫ్ఎస్‌యూ ట్రోఫీ, న్యాయశాస్త్రంలో ప్రతిభకు ఆరుషి శర్మికు మణిపూర్ కప్ ఫర్ లాను అందజేశారు. అంతేకాకుండా కంప్యూటర్ అధ్యయనాల్లో ప్రతిభ కనబరిచిన శివచంద్రన్‌కు ఎన్‌సీఆర్‌బీ ట్రోఫీ వరించింది. ఫేజ్ వన్‌లో ఉత్తమ విదేశీ ప్రొబేషనర్‌గా డైరెక్టర్ ట్రోఫీని లెక్షిన్ పెల్డెన్ లామో అందుకోగా.. ఫేజ్ వన్‌లో ఉత్తమ ప్రొబేషనర్‌గా గౌరవ్ ఉప్పల్‌కు.. డైరెక్టర్ ట్రోఫీని అందజేశారు.

నవరాత్రి వేడుకల్లో సినిమా పాటలకు డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు సినిమా పాటలకు డ్యాన్సులు చేస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని మద్రాస్? హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు తమిళనాడు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సినిమా పాటలకు నృత్యాలు చేయడంపై మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఉత్సవాల నిర్వహణకు పోలీసులు విధించిన నిబంధనలు ఉల్లంఘిం చినట్లు గుర్తిస్తే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర చంద్రబాబు ప్లాన్‌కు

రేవంత్ సహకారం



హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమల సాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

బతుకమ్మ సందర్భంగా
బంతి పూల సందడి



మంచిర్యాల జిల్లాలక్షట్టిపేట్ :
అక్టోబర్ 17(మెదక్ టుడే న్యూస్)
లక్షేట్టిపేట మున్సిపాలిటీ మెయిన్ రోడ్ బజార్లో, తెలంగాణ ఆడపడుచులందరికి ఇష్ట దేవత అయిన గౌరమ్మ (బతుకమ్మ)ను భక్తి శ్రద్దలతో పూజించి, బంతి పూలు , సీతమ్మ పూలు ,తంగేడు పూలు, గునుగపూలు, తామ రపూలు,బీరపూలు.... ఇలా ప్రకృతి లో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మ ను అలంకరించి , భక్తి శ్రద్ధలతో పూజించి, నూతన వస్త్రాలు ధరించి ఆట పాట డప్పు చెప్పుల్లతో సాగా నంపి, గ్రామం లోని చెరువు లేదా వాగుల్లో నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ ను అలంకరించ డానికి ఇలా మార్కెట్ లో దొరికే పూలను కొనుగోలు చేస్తారు. ఆడపడుచులందరికి పూల అవసరంను దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల్లో సాగుచేసిన పూలను మార్కెట్ లో అందరికి అందుబాటులో ఉండేలా వ్యవసాయ దారులు మరియు వ్యాపారులు ఇలా రోడ్డుకు ఇరువైపులా విక్రయానికి సిద్ధంగా ఉంచా రు.మెదక్ టు డే న్యూస్ ప్రతినిధి వారిని సం ప్రదించగా,ఆడపడుచుల ఆనందమే మా ఆనందమని విక్రయించే వారు సంతోషం తో తెలియజేసారు.

చేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
ఉచిత మధుమేహ పరీక్షలు

చేగుంట, అక్టోబర్ 17 మెదక్ టుడే న్యూస్
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శని వారం చేగుంట పట్టణంలోని యశోద డయా గ్నొస్టిక్ సెంటర్‌లో ఉచిత మధుమేహ పరీక్ష లు నిర్వహించారు. లయన్స్ క్లబ్ 2026-27 సంవత్సరంలో చేపడుతున్న డయాబెటిస్ పర్మనెంట్ ప్రాజెక్టులో భాగంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి ఆదేశాల మేరకు, డయాబెటిస్ ఇన్‌చార్జి డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ సీహెచ్ అరుణ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలు వురికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించి, వ్యాధి పట్ల అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్య క్షుడు లయన్ రాజనకు రామచంద్రం, కార్య



దర్శి లయన్ బుర్కా నాగరాజు, డిస్ట్రిక్ట్ చైర్‌ఎ ర్సన్ దాసోజు వీరబ్రహ్మం,పాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగి స్తామని వారు తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

●జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా :లక్షేట్టిపేట
అక్టోబర్ 17(మెదక్ టుడే న్యూస్)
ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షేట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగు ల సంఖ్య, వ్యాధుల వివరాలు, మందుల లభ్య త, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించి ఆసుపత్రికి ప్రతిరోజూ వస్తున్న రోగులు, నమోదు అవుతున్న వ్యాధు లు, చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలు సుకున్నారు. దగ్గు, జలుబు, జ్వరాలతో పాటు డెంగ్యూ లక్షణాలతో వస్తున్న రోగుల వివ రాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అవసర మైన మందులు సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ల్యాబ ్‌ను సందర్శించి పరీక్షల నిర్వహణ, రోగుల వివరాల నమోదు, రిజిస్టర్ల నిర్వహణ అం శాలను పరిశీలించి, ఆసుపత్రికి వస్తున్న రోగు ల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయా లని, వ్యాధులపై సమగ్ర సమాచారాన్ని అందు బాటులో ఉంచాలని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి కి అందుతున్న వైద్య సేవలు, ఆహార నాణ్యత తదితర అంశాలపై ఆరా తీశారు. డెంగ్యూ లక్షణాలతో ఆసుపత్రికి వస్తున్న రోగులు ఏ ప్రాంతాలకు చెందినవారో గుర్తించి, ఆయా ప్రాంతాలలో త్రాగునీటి నాణ్యతను పరీక్షిం చడంతో పాటు వ్యాధుల వ్యాప్తికి దారితీసే పరిస్థితులను గుర్తించాలని తెలిపారు. మున్సి పల్ పరిధిలోని 10వ వార్డులో త్రాగునీటి



సరఫరాకు సంబంధించి సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో లక్షేట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో వెంటనే నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సర ఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతను నిర్ధారి ంచేందుకు 10వ వార్డుతో పాటు పట్టణంలోని అన్ని వార్డులలోనూ నీటి నమూనాలు సేక రించి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, వివరాలను సమగ్రంగా పరిశీలిం చాలని వైద్యులకు సూచించారు. మున్సిపల్ అధికారులు అన్ని వార్డులలో త్రాగునీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని, మురు గునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను నివారిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన పారిశు ద్ధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని తెలి పారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అం దించడం, అంటువ్యాధుల వ్యాప్తిని అరిక ట్టడం, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ
ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం





చేగుంట, అక్టోబర్ 17: మెదక్ టుడే న్యూస్
చేగుంట పట్టణ కేంద్రంలోని హనుమాన్ వీధిలో కొలువైన దుర్గామాత అమ్మవారి సన్ని ధిలో శనివారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. చేగుంట ఉప సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు భక్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధల మధ్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిం చారు.ఈ కార్యక్రమంలో చేగుంట మహం కాళి గుడి చైర్మన్ సంద్రుగు సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ, చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, ఈవో వెంకటేశం, పాలకవర్గ సభ్యులు జైశ్రీరామ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

సీతారామ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
బహుమతులు అందజేసిన వార్డు సభ్యుడు ఆకుల సుఖేందర్



చేగుంట, అక్టోబర్ 17 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండల కేంద్రంలోని సీతారామ కాలనీలో అట్లా బతుకమ్మ వద్ద బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా, అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మల పోటీలో అందంగా బతుకమ్మలు పేర్చిన మహిళలకు మొదటి, రెండవ, మూ డవ, నాల్గవ బహుమతులను వార్డు సభ్యుడు ఆకుల సుఖేందర్ స్వయంగా అందజేసి ఘనంగా సత్కరించారు.టకాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాటలు పాడుతూ, ఆడుతూ బతుకమ్మ ఆడారు. బతుకమ్మల అందం, మహిళల ఉత్సాహంతో కాలనీ మొత్త ం పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వంశీ, సెక్రెటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ సాయి దీప్, కరణం గణేష్, కొత్త నాగలింగం తదితరులు పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

బి జె పి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



మంచిర్యాల జిల్లా లక్షేట్టిపేట
అక్టోబర్ 17(మెదక్ టుడే న్యూస్
బతుకమ్మ పండుగ సందర్భంగా ఈరోజు లక్షట్టిపేట్ పట్టణం ఫంక్షన్ హాల్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్షట్టిపేట్ పట్ట ణం, రూరల్ మరియు హాజీపూర్ మండల బతుకమ్మ సంబురాలు మరియు కార్యకర్తల సమ్మేళనంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు నాథ్ వెరబెల్లి మరియు వారి సతీమణి ప్రవ ంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవంతి మహిళలతో బతుకమ్మ ఆడి అందరి కి బతుకమ్మ పండుగ మరియు దసరా శుభాకా ంక్షలు తెలిపారు.
తెలంగాణ సంప్రదాయా నికి ప్రతీక బతు కమ్మ మరియు దసరా పండుగ అని ప్రతి ఒక్కరు మన సంస్కృతి సంప్రదా యాలను ప్రతిబింబించేలా పండుగ జరుపు కోవాలని అదే విధంగా దేవి నవరాత్రులు సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండాలని వేడుకున్నారు.

జయలక్ష్మినగర్ ఫేజ్-3 లో ఘనంగా
శరన్నవరాత్రి ఉత్సవాలు



●లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు
● భారీగా అన్నదాన కార్యక్రమం.. హాజరైన మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల మంజుల ప్రమోద్ రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 17:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మినగర్ ఫేజ్-3 కాలనీలో జై దుర్గా మాత అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గత తొమ్మిది సంవత్స రాలు గా నిర్వాహకులు ఈ ఉత్సవాలను ఘనంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఏడో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భ ంగా ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల మంజుల ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జయలక్ష్మినగర్ ఫేజ్-3లో తొమ్మిదేళ్లుగా దేవీ నవరాత్రులను ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవం గా నిర్వహించడం అభినందనీయమ న్నారు. సుమారు 1500 నుంచి 2000 మంది భక్తు లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందని, కాలనీవాసులపై అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాం క్షించారు. గతంలో స్థానికులు తనను కౌన్సిల ర్‌గా ఆదరించి గెలిపించినందుకు ఈ సంద ర్భంగా కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపా రు.అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. కాలనీవాసులు, మహిళలు, యువత సహకారంతో ఏటా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలి పారు. మాజీ కౌన్సిలర్ మంజుల ప్రమోద్ రెడ్డి ఎల్లవేళలా వెన్నంటి ఉంటూ సలహాలు, సూచనలు అందిస్తూ యువతకు మార్గదర్శక ంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులకు అసోసియేషన్ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జై దుర్గామాత అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో
కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగినది



జగిత్యాల జిల్లా
కోరుట్ల అక్టోబర్ 17 : (మెదక్ టుడే న్యూస్)
కోరుట్ల నియోజకవర్గం పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ శ్రీమతి వసంత తిరుమల అధ్యక్షతన ఈరోజు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగి నది. ఇట్టి సమావేశంలో పొందుపర ్చిన(6) అంశలలో (5) అంశాలను మాత్రమే కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు.అనంతరం చైర్ పర్సన్ సభ్యులందరూ రాబోయే వేసవికాలం దృష్ట్యా అన్ని వార్డులలో ప్రజలకు నీటి సరఫర చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారు లను ఆదేశించారు.
రాబోయే బతుకమ్మ, దసరా పండగలకు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకు ండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధి కారులను ఆదేశించారు.
ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వసంత తిరుమల, మున్సిపల్ కమి షనర్ వి. రాఘవేంద్ర వైస్ చైర్ పర్సన్ మహ మ్మద్ షాహిద్, గౌరవ కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొడిచన్ పల్లి కి క్రికెట్ కిరీటం





● పాపన్నపేట మండల స్థాయి టోర్నమెంట్‌లో విజేతగా పొడిచన్ పల్లి..ద్వితీయ స్థానంలో పాపన్నపేట

పాపన్నపేట,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:
పాపన్నపేటమండల కేంద్రంలో భారతి సిమెంట్స్,సుధా ట్రేడర్స్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది.ఈ పోటీల్లో పొడ ిచన్ పల్లి జట్టు ప్రథమ బహుమతి సాధిం చగా,పాపన్నపేట జట్టు ద్వితీయ, పొడిచన్ పల్లి తండా జట్టు తృతీయ స్థానాల్లో నిలిచా యి.ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి భారతి సిమెంట్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు నాగేశ్వరరావు, శ్రీధర్, శంకరయ్య,సంతోష్, గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అంద ిజేశారు.క్రీడాకారుల్లో ఉత్సాహంమండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆకుల అభిలాష్, సుంకరి సతీష్, పుర్రె శ్రీకాంత్, ఆకుల సాయి, ఆకుల నితీష్, బెస్త శ్రీశైలం, రాజు, దున్న శివగౌడ్, మధునాల అరవింద్, చామంతుల అరవింద్, ఎండీ హాజీ, గంగాధర్, ఎండీ కలీం, చోటు, ఆసిఫ్, నిఖిల్, నాయికోటి శ్రీను, గొల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా, బతుకమ్మ పండుగల ఎఫెక్ట్.. పంతంగి
టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ చూశారా..

దసరా, బతుకమ్మ పండగల నేపథ్యంలో జనాలు హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్తుండటంతో రాష్ట్రంలో పలు ప్రధాన రహదారులు రద్దీగా మారిపోయాయి. ప్రయా ణికులు వెళ్తున్న వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతోంది. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలు యాదా ద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జాతీయ రహదారి 65పై పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా నిలిచిపోయాయి.
పండుగల నేపథ్యంలో రద్దీ మరింత ఎక్కువగా పెరుగకముందే ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల వెంబడి వాహనాలు పంపిస్తూ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. చౌటుప్పల్ ఫ్లైఓవర్ల నిర్మాణంతో సర్వీసు రోడ్డుపై వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి.ఫాస్టాగ్ బ్యాలెన్స్ లేక పోవడం, సాంకేతిక సమస్యలు కూడా టోల్ ప్లాజా వద్ద రద్దీకి మరో కారణం అని అధికారులు చెబుతున్నారు.
ఇక రద్దీని దృష్టిలో ఉంచుకొని చౌటుప్పల్ పరిధిలోని లక్కారం నుంచి వలిగొండ మార్గం మీదుగా చిట్యాలకు చేరుకునేలా వాహనాలను ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లిస్తున్నారు. మరోవైపు
పంతంగి టోల్ ప్లాజా వద్ద విజయవాడవైపు వెళ్లే వాహనాలు భారీ సంఖ్యలో టోల్ ప్లాజా వద్ద ఆగాయి.

శ్రామికుల ఇంట 'దసరా' వెలుగులు

450 మంది కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

● సొంత కుటుంబసభ్యుల్లా ఆదరించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

అమీన్‌పూర్, అక్టోబర్ 17:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

నిత్యం ప్రజారోగ్యం, తాగునీటి సరఫరా కోసం శ్రమిస్తున్న శ్రామికుల ఇళ్లలో పండుగ వెలుగులు నింపాలన్న సంకల్పంతో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దసరా పండుగను పురస్కరించుకుని ఆదర్శనీయ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అమీన్‌పూర్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ (వాటర్ బోర్డు) కార్మికులు సుమారు 450 మందికి తన నివాసంలో కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు షర్టులు అందజేసి



ఆత్మీయంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ఎండనక, వాననక నిత్యం రహదారులను శుభ్రపరుస్తూ, తాగు నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా శ్రమిస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణలో పెద్ద పండుగైన విజయదశమిని వారు కూడా తమ కుటుంబాలతో కలిసి ఆనందోత్సాహాల నడు మ జరుపుకోవాలనే ఉద్దేశంతోనే వారిని సొం త కుటుంబ సభ్యులుగా భావించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్మికుల మోములో చిరునవ్వు చూడటమే తమ కుటుంబానికి నిజమైన పండుగ సంతోషాన్ని



ఇచ్చిందన్నారు.అనంతరం కార్మికులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల సేవలో ఉండే తమ శ్రమను గుర్తించి, పండుగ వేళ పెద్ద దిక్కుగా నిలిచి గౌరవించినందుకు నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తున్న నరసింహ గౌడ్ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులో వారు మరింత ఉన్నత పదవులు అధిష్టించి ప్రజాసేవలో ముందంజలో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ జి యువసేన సభ్యులు ఇంద్రేశం ప్రకాష్, ముదిరాజ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, దాసు యాదవ్, శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమీన్‌పూర్ దసరా మహోత్సవాలకు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఆహ్వానం

అమీన్‌పూర్, అక్టోబర్ 17:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో నిర్వహించనున్న విజయదశమి దసరా మహోత్సవం, రావణ దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును ఆహ్వానించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంగళవారం (తేదీ: 20) సాయంత్రం 6:00 గంటలకు పెద్ద చెరువు కట్ట వద్ద జరిగే ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇద్దరు అన్నదమ్ముల మృతిపై పలు అనుమానాలు

సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్

●ఇది ముమ్మాటికీ హత్యేనని అనుమానం వ్యక్తం చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి :
అక్టోబర్ 17(మెదక్ టుడే న్యూస్)

ఇంద్రవెల్లి మండలం హర్కపూర్ తండాకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు బావిలో శవాలై తేలిన ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి బీజేపీ నాయకులతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులకు వృద్ధ తల్లిదండ్రులు, భార్యాపిల్లలు ఉన్నారని, ఈ ఘటనతో వారి కుటుంబాలు






దిక్కుతోచని స్థితిలో పడ్డాయని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణను వేగవంతం చేసి, మృతుల మరణానికి గల కారణాలను వెలికితీయాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రితేష్ రాథోడ్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఇస్లాపూర్ సర్పంచ్ కుటుంబానికి పరామర్శఅనంతరం కేస్లాపూర్ సర్పంచ్ మేశ్రం తుకా రాం తండ్రి ఇటీవల మృతి చెందడంతో, వారి కుటుంబ సభ్యులను రితేష్ రాథోడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ అసెంబ్లీ కో-కన్వీనర్ ఆరెల్లి రాజలింగం, బీజేపీ మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధిక రాథోడ్, జిల్లా నాయకులు దీపక్ సింగ్ శేఖా వత్, శివ కుమార్ జైస్వాల్, మండల నాయ కుడు మస్కే రాజవర్ధన్ తదితరులు పాల్గొ న్నారు.

అమీన్‌పూర్, బీరంగూడ పరిధిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





అమీన్‌పూర్ అక్టోబర్ 17:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శనివారం పలు కాలనీల్లో కొలువుదీరిన దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మారుతి హిల్స్,సృజన లక్ష్మీ నగర్,జయలక్ష్మి నగర్,మంజీరా నగర్,
సాయి భగవాన్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, కిష్టారెడ్డిపేట్ గ్రామం.ఆయా కాలనీలలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల్లో తుమ్మల పాండురంగారెడ్డి వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మాతృమూర్తికి తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం పలు చోట్ల నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రులు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. జగన్మాత ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించాను. ఉత్సవాల చివరి రోజైన అమ్మవారి నిమజ్జనోత్సవం, శోభాయాత్ర ఎలాంటి ఆటంకాలు, లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా, వైభవంగా జరగాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు.కాలనీల పర్యటన సందర్భంగా ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డికి ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాలువాలు కప్పి, పూలమాలలతో ఆయన్ను ఘనంగా సన్మానించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, బిజిలి రాజు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్,ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల కరెంటు అందించాలని క్యాండిళ్లతో ర్యాలీ

● మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల జిల్లా.లక్షెట్టిపేట :అక్టోబర్ 17
(మెదక్ టుడే న్యూస్)

మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేట పట్టణంలో రైతులకు 24 గంటల కరెంటు అందించాలని రైతులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ .

అనంతరం వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కోతులతో రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలతో రైతులు మరియు ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు అదేవిధంగా కరెంటు సరిగ్గా లేక మోటార్లు కాలిపోతున్న ట్రాన్స్ఫార్మర్లు పేలిపోతున్నాయి తద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పొలాలకు నీళ్లు పెట్టడానికి రైతులు అర్ధరాత్రి కూడా ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు రైతుల పంటలు ఎండిపోతున్న పెట్టుబడులు నాశనం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీసం సోయలేదు ముందస్తు ప్రణాళిక లేదు సమస్య పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేదు అని అన్నారు. రైతులకు సక్రమంగా కరెంటు ఇవ్వలేని ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదు అని తెలిపారు. ఈ పరిస్థితి కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని అన్నారు. కెసిఆర్ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురైన తెలంగాణకు విద్యుత్ కొరత రాకూడదని లక్ష్యంతో భద్రాద్రి,యాదాద్రి వంటి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును నిర్మించాలని తెలిపారు కెసిఆర్ నిర్మించిన విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును సరఫరా చేసుకోలేని పరిస్థితి ఎందుకు వచ్చిందిథర్మల్ విద్యుత్ కేంద్రాలు పూర్తి సామర్థ్యం తో పనిచేయడానికి అవసరమైన ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.





విద్యుత్ కేంద్రాల్లో ఉండి ఉత్పత్తి సామర్థ్యం ఉండి అయిన కరెంటు కోతలు ఎందుకు వస్తున్నాయి అనేదానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు సింగరేణిని దెబ్బతీసి తెలంగాణ విద్యుత్ వ్యవస్థను సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నడుతున్నారని అన్నారు. సింగరేణి కాపాడుకోవడం అంటే బొగ్గును కాపాడుకోవడం మాత్రమే కాదు తెలంగాణ విద్యుత్ భద్రతను రైతుల పంటలను ప్రజల భవిష్యత్తును కాపాడుకోవడం అని తెలిపారు ప్రజా పాలన అంటే సింగరేణి దెబ్బతీసి,విద్యుత్ వ్యవస్థను బలహీనపరిచి చివరకు కరెంటు కోతల భారాన్ని రైతుల మీద వేయడమేన అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ గారి నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సుమారు 7000 మెగావాట్ల స్థాయి నుంచి 20000 మెగావాట్లకు పైగా పెంచినట్లు తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి 24 గంటల కరెంటు కరెంటు అందించిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు కోతులతో రైతులు అల్లాడుతున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు కరెంటు కోతల వల్ల పంటలు ఎండిపోతున్న రైతులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు కాలిపోయిన మోటార్లు ట్రాన్స్ఫార్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు విద్యుత్ ఉత్పత్తి,బొగ్గు నిల్వలు,సరఫరా పరిస్థితి పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో టెండర్లు, బొగ్గు ఉత్పత్తి,నిల్వలు, ఆర్థిక లావాదేవీల పై వచ్చిన ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కరెంటు కోతలకు బాధ్యత ఎవరిది? బొగ్గు సరఫరాలో సమస్యలకు బాధ్యత ఎవరిది సింగరేణి భవిష్యత్తుకు బాధ్యత ఎవరిది ఈ ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని తెలిపారు విద్యుత్ వ్యవస్థను రాజకీయ ప్రచారంతో కప్పిపుచ్చుకోకుండా రైతులకు 24 గంటల కరెంటు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈరోజు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గంలో ఎండాకాలం ఎవరు పంట వేయవద్దు ప్రభుత్వానికి సహకరించాలని కోరడం చాలా సిగ్గుచేటని అన్నారు.
మంచిర్యాల ఎమ్మెల్యేకి పరిపాలన చేతకాక ప్రజలను పంట వేయొద్దని చెప్తున్నారని అన్నారు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అసెంబ్లీలో మాత్రం మా ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా ఒక చుక్క కూడా బయటకి పోనీయమని పెద్దపెద్ద మాటలు మాట్లాడరు కానీ అవి మాటలకే పరిమితం అయ్యాయని హెద్దేవ చేశారు. దివాకర్ రావు గారు ఏం చేశారు అని మాట్లాడిన సన్నాసులకు ఈ రోజు దివాకర్ రావు గ కట్టించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు రాష్ట్రానికే దిక్సూచి అయిందని ఈరోజు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెప్పడం కాంగ్రెస్ పార్టీ కి చెంపపెట్టు అని తెలిపారు. తలపకు గోదారి పెట్టుకొని మంచిర్యాల నియోజకవర్గాన్ని ఎండపెడుతున్నారంటే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అసమర్థ పాలనకి ఇది నిదర్శనమని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గానికి మరియు తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 24 గంటల కరెంటు మరియు నీరు అందించాలని లేదంటే ఎమ్మెల్యేల,మంత్రుల ముఖ్యమంత్రి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల మరియు పట్టణ మరియు దండేపల్లి మండల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

ఫామ్ పాండ్లతో బహుళ ప్రయోజనాలు



● ఎల్ నీ నో ను ఎదుర్కోవాలంటే భూగర్భ జలాల పరిరక్షించాలి
●నిబంధనల ప్రకారం ఫామ్ పాండ్ల కమ్యూనిటీ సోక్ పిట్స్, నిర్మాణాలు చేపట్టాలి
●వీబీ--జీ రామ్ జీ పథకం కింద పనులు వేగవంతం చేయాలి
●జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)

శనివారం పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో వి బి జి రామ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.పంటల సాగుకు నీటి కొరత లేకుండా, వర్షపు నీటిని ఒడిసిపట్టి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకునేందుకు చేపడుతున్న ఫామ్ పాండ్ల నిర్మాణ శి,సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం , జలసిరి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించా రు.గ్రామాల్లో భూగర్భ జల మట్టాల పెంపు, నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వీబీ--జీ రామ్ జీ పథకం కింద అవసరమైన పనులను గుర్తించి, చేపట్టాలని సూచించారు.చెక్ డ్యామ్ల నిర్మాణం, మరమ్మతులు, ఇతర నీటి సంరక్షణ పనులకు సంబంధించి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు,ఎంపీడీవో విష్ణువర్ధన్,తాహసిల్దార్ సతీష్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలి



●జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్నీ సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నుంచి గృహనిర్మాణ శాఖా అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలని,ఇప్పటివరకు మొదలు పెట్టని మొదటి విడత, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.ఇప్పటి వరకు మొదలు పెట్టని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ను గుర్తించి వారికి ప్రేరణ కల్పించాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో పిడి హౌసింగ్ మాణిక్యం , హౌసింగ్ ఏ ఈ,డి ఈ లు పాల్గొన్నారు.

ఎల్ నీ నో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు

నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత

● ఫామ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ప్రయోజనం
● జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
ఎల్ నీ నో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు సూచించారు.శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నీటి గుంతలు, ఫామ్ పాండ్స్, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు వంటి పనులను చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నా రుగ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు సహజ వనరుల సంరక్షణకు తోడ్పడలన్నారు.ఎల్ నీ నో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



●ఫైళ్లు, రికార్డుల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
మెదక్‌జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌ను శుభ్రం చేయడంతో పాటు, పోలీస్ స్టేషన్ల ఆవరణల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్లలోని ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో అమర్చుతూ 5ఎస్ విధానాన్ని అమలు చేశారు. అవసరమైన రికార్డులను వర్గీకరించడం, ఫైళ్లను సులభంగా గుర్తించేలా క్రమబద్ధీకరించడం, కార్యాలయ గదులు, ఫర్నిచర్, ఫైళ్ల అల్మారాలను పరిశుభ్రంగా ఉంచడం, రికార్డుల నిర్వహణకు నిర్దిష్ట ప్రమాణాలను పాటించడం, ఈ విధానాలను నిరంతరం కొనసాగించడం వంటి అంశాలపై దృష్టి సారించారు.పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కార్యాలయాలను క్రమబద్ధంగా నిర్వహించాలని, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు.



పెండింగ్ కేసుల దర్యాప్తును

వేగవంతం చేయాలి





● నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
● కొడిపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ,డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

మెదక్,అక్టోబర్,17,మెదక్ టుడే న్యూస్:(ప్రతినిధి)
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం వార్షిక తనిఖీలో భాగంగా కొడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమీక్షించారు.నేరస్తులకు శిక్షలు పడేలా పటిష్ట ఆధారాలు సేకరించి, కోర్టుల్లో కేసుల నిరూపణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అనుమానితులపై నిఘా పెంచి, రాత్రి పెట్రోలింగ్‌ను పటిష్టం చేయాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని, స్థానిక సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ.. విధులను క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. డయల్ 112కు వచ్చే అత్యవసర కాల్స్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర పోలీస్ సహాయం అందించాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్సై అమర్, సిబ్బంది ఉన్నారు.

చేగుంటలో ఘనంగా అంతర్జాతీయ

పేదరిక నిర్మూలన దినోత్సవం



చేగుంట, అక్టోబర్ 17 మెదక్ టుడే న్యూస్
చేగుంట పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చేగుంట బ్యాడ్మింటన్ అధ్యక్షులు పి. విష్ణు కుమార్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని మక్కరాజుపేట రోడులో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి అమరులకు నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి పట్టణ పురవీధుల్లో విద్యార్థులు, యువతతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నిస్సహాయులకు చేతనైన సహాయం అందించడమే నిజమైన మానవత్వమని పిలుపునిచ్చారు. అనంతరం సెమీ ఆర్ఫన్ పిల్లలకు పౌష్టికాహారంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. విష్ణు, ఎన్. కిషోర్, వివేక్, అక్బర్, వెంకటి, శేఖర్, అనిల్, గణేష్, శ్రావణ్, రవి, నరేష్, బాలేష్, జీవన్, శామ్, మధు, యూసఫ్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ శుభాకాంక్షలు

తెలియజేసిన సర్పంచ్



మంచిర్యాల జిల్లా :
లక్షెట్టిపేట -అక్టోబర్ 17(మెదక్ టుడే న్యూస్)
మంచిర్యాల జిల్లా, లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు గ్రామ సర్పంచ్ నల్లపు. రజిత పోషమల్లు గ్రామ మహిళా సోదరిమణులందరికి, తెలంగాణ ఆడపడుచుల ఇష్ట దేవత అయిన గౌరమ్మ ను బతుకమ్మ పండగ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించి, భక్తి శ్రద్దలతో పూజించి,ఆదివారం రోజు గ్రామ మహిళలందరు నిమజ్జనం చేస్తున్న సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసారు.

ఆహారాన్ని ఎక్కువగా తింటూనే బరువును తగ్గించుకోవచ్చా

అది సాధ్యపడుతుందా.. ఎలా



39 ఏళ్ల వయస్సున్న ముగ్గురు పిల్లల తల్లి, సామాజిక మాధ్యమాల ప్రభావశీలి ఎరిన్ స్టాన్జిక్ తన జీవసంబంధ వయసు 22 ఏళ్లుగా ఉందని వెల్లడించారు. ఆహార నియమాలు, వ్యాయామ పద్ధతులను తరచూ సామాజిక మాధ్యమాల్లో పంచుకునే ఆమె.. అధిక పరిమాణంలో ఆహారం తీసుకుంటూనే తక్కువ కేలరీలు పొందే విధానాన్ని అనుసరించి 9 కిలోలకు పైగా బరువు తగ్గినట్లు తెలిపారు. ఐదుగురు సభ్యులున్న తన కుటుంబానికి అవసరమైన ఆహారాన్ని వారానికి సుమారు 20 రకాల ప్రధాన పదార్థాలతోనే సిద్ధం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆహార విధానాన్ని పాటించడం వల్ల గత 11 నెలలుగా తగ్గిన బరువును కొనసాగించగలుగుతున్నట్లు వివరించారు.

ఎలాంటి ఆహారం తీసుకోవాలి..

అధిక పరిమాణం, తక్కువ కేలరీల ఆహార విధానంలో కడుపు నిండేలా ఎక్కువ మోతాదులో ఆహారం తీసుకుంటూనే శరీరానికి అందే కేలరీలను నియంత్రిస్తారు. నీరు, పీచు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్ పదార్థాలకు ఇందులో ప్రాధాన్యం ఇస్తారు. ఇలాంటి ఆహారం ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి ఆకలి, ఆహారం తినాలనే కోరికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో భోజన పరిమాణాన్ని బాగా తగ్గించకుండానే బరువు నియంత్రణకు ప్రయత్నించవచ్చు. అయితే, ఆహారంలో పోషక విలువలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవడం కూడా అవసరం.

ఇవి ముఖ్యం..

ఆహారంలో అరటిపండ్లు, బెర్రీలు, ఉల్లిపాయలు, వెల్లుల్లి, చిలగడదుంపలు, అవకాడోలు, ఆకుకూరలు, క్యాబేజీ కుటుంబానికి చెందిన కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలతో తయారైన చపాతీలు, ఓట్స్, నల్ల బీన్స్, శనగలు, ఎర్ర కందిపప్పు, క్వినోవా, చియా గింజలు, వాల్‌నట్స్, హమ్మస్, సోయా పాలు, టోఫు, టెంపే వంటి పదార్థాలను చేర్చినట్లు తెలిపారు. అలాగే, ప్యాకెట్లలో లభించే శుద్ధి చేసిన ఆహార పదార్థాలను దాదాపుగా పూర్తిగా మానేయాలి. పండ్లు, కూరగాయలు, తక్కువ ప్రాసెసింగ్ చేసిన సహజ ఆహారాలనే ఎక్కువగా తీసుకోవాలి. వీటిలో పీచు, నీటి శాతం అధికంగా ఉండడంతో తక్కువ కేలరీలతోనే కడుపు నిండిన భావన కలుగుతుంది.

వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా..

బరువు తగ్గాలంటే శరీరం ఖర్చు చేసే కేలరీల కంటే తక్కువ కేలరీలు ఆహారం తీసుకోవాలి. బరువు తగ్గిన తర్వాత దాన్ని కొనసాగించడానికి కూడా ఈ ఆహార విధానం సులభంగా ఉపయోగపడుతుంది. ఈ విధానం సులభంగా పాటించగలిగేలా, ఆహ్లాదకరంగా ఉండటంతోపాటు ఫలితాలను అందిస్తుంది. అయితే, జీవసంబంధ వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, శరీరంలోని కణాలు, కణజాలాలు, అవయవాల పనితీరును సూచించే అంచనా.

అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



● మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు
● విశేష పూజలు చేసిన దాకనోళ్ల మంజుల - శ్రీనివాస్ రెడ్డి దంపతులు
● భారీగా పాల్గొన్న మహిళలు, ఘనంగా కుంకుమార్చన

అమీన్‌పూర్, అక్టోబర్ 17:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో కొనసాగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం అమ్మవారు మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాల్లో అమీన్‌పూర్ వాసులు దాకనోళ్ల మంజుల – శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు చివరి ఘట్టానికి చేరుకోవడంతో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు .ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలకు ఏర్పాట్లు: మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిగత 17 సంవత్సరాలుగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలను అత్యంత కన్నుల పండుగగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 20వ తేదీ మంగళవారం సాయంత్రం జరిగే విజయదశమి (దసరా) వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా.



నిలవనున్నాయని వెల్లడించారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి స్థానిక గ్రామసులతో పాటు పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ అధికారులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కొనియాడారు. భక్తుల ఆంతా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పాండురంగారెడ్డితో పాటు గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి తెలంగాణలో మోస్తరు వర్షాలు : వాతావరణ శాఖ



హైదరాబాద్ : తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తర తమిళనాడు,దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు మధ్య కొనసాగుతోందని వివరించారు .
దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న సదరు ఉపరితల ఆవర్తనం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. శనివారం ఉదయం 5 గంటలకు సమయానికి బలహీన పడిందని పేర్కొన్నారు. రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన ఉరుములు, గంటకు 30 నుంచి 40 కి.మీ.
వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది హైదరాబాద్ వాతావరణ కేంద్రం సంచాలకులు తెలిపారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..